క్లుప్తంగా

పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉంచాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ వర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో విద్యార్థులకు సరిపడా పోటీ పుస్తకాలు అందుబాటులో ఉంచాలని వర్సిటీ గిరిజన శక్తి విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం లైబ్రరీ సందర్శనకు వచ్చిన లైబ్రరీ ఇన్‌చార్జ్ లావణ్యకు వినతిపత్రం అందజేశారు. లైబ్రరీలో నెలకొన్న సమస్యల్ని వివరించారు.

విద్యుత్ అధికారుల పొలంబాట



డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామ శివారులో మంగళవారం విద్యుత్‌శాఖ అధికారులు పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీర్ ఉత్తమ్ కుమార్ జాడే, తహసీల్దార్ ప్రభాకర్ మాట్లాడుతూ.. వ్యవసాయానికి నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామని, విద్యుత్ పరంగా ఏమైనా సమస్యలుంటే ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకురావాలని, సొంతంగా మరమ్మతులు చేయొద్దని సూచించారు. నూతన వ్యవసాయ కనెక్షన్లు త్వరితగతిన విడుదల చేస్తున్నామని తెలిపారు. ఖిల్లా రామాలయ చైర్మన్ శాంతయ్య, ఏఈ గంగారాం ఉన్నారు.

తెయూలో వసతులు కల్పించాలి



తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీలో మౌలిక వసతులు కల్పించాలని, సమస్యలు పరిష్కరించాలని లంబాడి స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ జీవన్ నాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం తెయూ వీసీ ప్రొఫెసర్ యాదగిరిరావును కలిసి వారు వినతిపత్రం అందజేశారు. వర్సిటీలో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది పోస్టులను భర్తీ చేయాలన్నారు. నాయకులు హనుమాన్సింగ్, సంతోష్ పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వాలు విఫలం



నిజామాబాద్ సిటీ: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని సీపీఎం నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో మంగళవారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రమేష్‌బాబు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడకపోతే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. నాయకులు పెద్ది వెంకట్ రాములు, నూర్జహాన్, శంకర్ గౌడ్, గంగాధర్ పాల్గొన్నారు.

జిల్లా సదస్సును జయప్రదం చేయండి



నిజామాబాద్ సిటీ: జిల్లాకేంద్రంలో ఈనెల 17న వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో మతోన్మాద, విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న జిల్లా సదస్సును జయప్రదం చేయాలని ఐక్యకార్యాచరణ కమిటీ నాయకులు కోరారు. కోటగల్లిలోని ఎన్‌ఆర్ భవన్‌లో మంగళవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్రంలో మోదీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తుందని మండిపడ్డారు. మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను చైతన్యం చేయాలని వామపక్ష పార్టీలు భావించాయన్నారు. వనమాల కృష్ణ, రమేష్ బాబు, ఆకుల పాపయ్య, శ్రీనివాస్, నాయకులు నరేందర్, వెంకన్న, ముష్కు సుధాకర్, రాములు, కే.గణేష్, సాయన్న పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ల సీజ్



సిరికొండ: మండలంలోని తాళ్లరామడుగు గ్రామంలోని కప్పలవాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై రామ్ మంగళవారం తెలిపారు. ట్రాక్టర్లను గనులు భూగర్భ జల శాఖ వారికి అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

సమగ్ర విచారణ జరిపించాలి

- బాసర ట్రిపుల్‌ఐటీలో విద్యార్థిని ఆత్మహత్య కారకులను శిక్షించాలి
- విద్యార్థి సంఘాల డిమాండ్



తెలంగాణ యూనివర్సిటీ క్యాంపస్‌లో..



నగరంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

నిజామాబాద్ సిటీ/తెయూ(డిచ్‌పల్లి)/నిజామాబాద్ అర్బన్: బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆత్మహత్య కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే ఏబీవీపీ కార్యకర్తలపై దాడులు చేసిన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈమేరకు మంగళవారం జిల్లాకేంద్రంతోపాటు తెలంగాణ యూనివర్సిటీలో ఏబీవీపీ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై ప్రశ్నిస్తే ఏబీవీపీ నాయకులపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. తీవ్ర గాయాలకు కారకులైన వీసీ, వార్డెన్, సెక్యూరిటీ ఇన్‌చార్జిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. అలాగే తెలంగాణ విద్యార్థి పరిషత్ నాయకులు నగరంలో మాట్లాడుతూ.. విద్యార్థిని ఆత్మహత్య కారకులను కఠినంగా శిక్షించాలన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులు ఆత్మహత్యకు పాల్పడటంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై సీబీఐ విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, నాయకులు శివ, రాకేష్, సాయికుమార్, అమృత్ కుమార్, పావని, రాకేష్, సమీర్, బాంధవ్య, హరినాథ్ రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు సత్యం, రమేష్, దేవిక, భాస్కర్, నిఖిల్, రాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

రాకేష్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి



సాయికుమార్‌ను పరామర్శిస్తున్న యెండల

నిజామాబాద్ నాగారం: బాసర ట్రిపుల్ ఐటీలో ధర్నాకు వెళ్లిన ఏబీవీపీ కార్యకర్తలపై అక్కడ విధులు నిర్వహిస్తున్న సీఎస్‌వో రాకేష్ ప్రయివేట్ సిబ్బందితో అతికిరాతకంగా, దారుణంగా దాడి చేయించారని, అతడిని వెంటనే సస్పెండ్ చేయాలని మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఏబీవీపీ కార్యకర్త సాయికుమార్‌ను ఆయన పరామర్శించి, మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ట్రిపుల్ ఐటీలో జరుగుతున్న వరుస ఆత్మహత్యలపై న్యాయ విచారణ జరిపించాలని, కమిషన్ ఏర్పాటు చేయాలన్నారు. దాడికి బాధ్యులైనా వారిపై తగిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నిజామాబాద్‌అర్బన్: బాసర ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థిని స్వాతిప్రియ తల్లిదండ్రులను ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కమిటీ అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్ పరామర్శించారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకంగా విచారణ చేపట్టి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తుందన్నారు. నాయకులు సాయికిరణ్, హరీష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలెక్కడ?

- రాష్ట్ర ప్రభుత్వానివి విజయోత్సవాలు కావు.. రాక్షసోత్సవాలు
- నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గ్యారంటీల్లో ఏడాది పూర్తి కావస్తున్నా.. ఒక్క గ్యారంటీ పూర్తిగా అమలు చేసిన పాపాన పోలేదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 26 రోజులు విజయోత్సవాలు చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటని, అవి విజయోత్సవాలు కావని.. రాక్షసోత్సవాలు అని పేర్కొన్నారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ధన్‌పాల్ మాట్లాడారు. కాంగ్రెస్ ఏడాది పాలన చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, ఆరు నెలలకే ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం వల్లే బీజేపీని 8 ఎంపీ స్థానాల్లో గెలిపించారని తెలిపారు. ఏడాది మొత్తం కమీషన్లకు కసరత్తులు.. ఉన్నది లూటీ చేయడానికే గడిచిపోయిందని ఆరోపించారు. ప్రజాపాలన దరఖాస్తులు, ఆరు గ్యారెంటీల అమలు ఎక్కడ అని ప్రజలు ప్రశ్నిస్తున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సర్వేకు బీజేపీ వ్యతిరేకం కాదని తెలిపారు. అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు, నాయకులు శంకర్, ప్రభాకర్, కిషోర్, ఆనంద్, భాస్కర్ శివనూరి, మఠం పవన్, పవన్ ముందాడ, కృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న సమగ్ర సర్వే



నిజామాబాద్ రూరల్: మండలంలోని 19 గ్రామాల్లో సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతుందని ఎంపీడీవో సుబ్రమణ్యం పేర్కొన్నారు. పలు గ్రామాల్లో మంగళవారం ఆయన సర్వేను పరిశీలించి, మాట్లాడారు. 19 గ్రామాల్లోని 8744 కుటుంబాలకు హౌస్ స్టిక్కరింగ్ పూర్తిచేసినట్లు తెలిపారు. అదేవిధంగా 1940 కుటుంబాలకు సర్వే నిర్వహించినట్లు వెల్లడించారు. సర్వేను పాదర్శకంగా నిర్వహిస్తున్నట్లు వివరించారు.

మోపాల్: మండలంలోని న్యాల్‌కల్ గ్రామంలో ఎన్యుమరేటర్లు చేస్తున్న సమగ్ర సర్వేను మండల ప్రత్యేకాధికారి గోవింద్‌రావు మంగళవారం పరిశీలించారు. అలాగే ఎంపీడీవో రాములు నాయక్, తహసీల్దార్ రామేశ్వర్ న్యాల్‌కల్, సిర్‌పూర్, ముదక్‌పల్లి, మంచిప్ప, నర్సింగ్‌పల్లి, తదితర గ్రామాల్లో సర్వేను పరిశీలించారు.

సంక్షిప్తం

దత్తాశ్రమానికి గడ్డి అందజేత



నిజామాబాద్ రూరల్: నగరంలోని దత్తాశ్రమ ట్రస్టుకు మంగళవారం గోకుల్ గోసేవ సమితి ఆధ్వర్యంలో ఒక ట్రాక్టర్ గడ్డిని దత్తాశ్రమ చైర్మన్ ఇప్పకాయల హరిదాస్‌స్వామికి అందజేశారు. సమితి సభ్యులు రామ్మోహన్, రాజశేఖర్, నగేష్, శంకర్, శ్రీనివాస్, బాలకిషన్, నరసయ్య ఉన్నారు.

మేక రామస్వామికి ఘన నివాళి



నిజామాబాద్ రూరల్: నగరంలో మంగళవారం ఆర్య సమాజ్ సంఘం ఆధ్వర్యంలో మేక రామస్వామి సంస్మరణ సభ నిర్వహించారు. ఈసందర్భంగా రామస్వామి చిత్రపటానికి సంఘ ప్రతినిధులు, పలువురు సాహితీవేత్తలు, కవులు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. హరిదా రచయితల సంఘం అధ్యక్షుడు ఘనపురం దేవేందర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, మద్దుకూరు సాయిబాబు, దారం గంగాధర్, తొగర్ల సురేష్, కరిపే సూర్యప్రకాష్, వేద మిత్ర, శ్రావణ్ కుమార్, కందకుర్తి యాదవరావు, రాసమల్ల గంగాధర్ పాల్గొన్నారు.

తెయూ వీసీకి సన్మానం



నిజామాబాద్‌నాగారం: తెలంగాణ వర్సిటీ వీసీ యాదగిరిరావును మంగళవారం ఆర్‌ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పుల్గం మోహన్ ఆధ్వర్యంలో సంఘ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, సన్మానించారు. సర్దార్ వినోద్‌కుమార్, కిరణ్‌కుమార్ ఉన్నారు.

వ్యవసాయ కమిషన్ సభ్యుడికి..



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గడుగు గంగాధర్‌ను మంగళవారం ఆయన నివాసంలో పలువురు నాయకులు కలిసి సన్మానించారు. మాజీ కార్పొరేటర్ గోపరి లక్ష్మణ్, కంఠేశ్వర్ ఆలయ మాజీ చైర్మన్, సాయిబాబా మందిర మాజీ చైర్మన్‌లు, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు గైని గంగారాం తదితరులు ఉన్నారు.

నుడా చైర్మన్‌ను కలిసిన సైకిల్ పోలో ప్లేయర్స్



నిజామాబాద్ సిటీ: జిల్లాకు చెందిన సైకిల్ పోలో ప్లేయర్స్ మంగళవారం నుడా చైర్మన్ కేశ వేణును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు ప్రతిభ కనబర్చడంపై కేశవేణు అభినందనలు తెలిపారు. జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనాలని సూచించారు. అవసరమైన శిక్షణను ఇప్పించేందుకు కృషిచేస్తానని కేశ వేణు వారికి హామీ ఇచ్చారు.

పశువైద్య శిబిరం



మోపాల్: మండలంలోని కులాస్‌పూర్ గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం నిర్వహించారు. పశువైద్యులు గోపికృష్ణ, మండల పశువైద్యాధికారి బాబూరావు, శిరీష గ్రామంలోని పశువులను పరీక్షించి చికిత్సలు చేశారు. అలాగే దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. గోపాలమిత్ర సూపర్‌వైజర్ సాయికృష్ణ, గోపాలమిత్ర గంగాధర్, రాజశేఖర్, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ, సాక్స్‌ల పంపిణీ



మోపాల్: మండలంలోని సిర్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ టీచర్స్ యూనియన్ గౌరవాధ్యక్షుడు కిషోర్ కుమార్ మంగళవారం షూ, సాక్స్‌లు పంపిణీ చేశారు. జిల్లా అధ్యక్షుడు లాటికర్ రాము, హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులు అనురాధ, గంగాప్రసాద్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

సిరికొండ: మండలంలోని తూంపల్లి జెడ్పీహెచ్‌ఎస్ విద్యార్థులు రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ నాగేష్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పల్లె శివాని, రితిష, కావ్య, అఖిల, విశాల్య, శ్రీనిధిలను ఎంఈవో, హెచ్‌ఎం రాములు, ఉపాధ్యాయులు అభినందించారు.



డంపింగ్ యార్డు స్థలం పరిశీలన



సుభాష్‌నగర్: నగరంలోని శ్రద్ధానంద్ గంజ్‌లోగల డంపింగ్ యార్డు స్థలాన్ని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి మంగళవారం పరిశీలించారు. వీలైనంత త్వరగా డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించాలని మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజేంద్రకుమార్‌ను కోరారు. అంతకుముందు మార్కెట్‌యార్డులో రైతులతో మాట్లాడారు. రైతుల వద్ద లారీల డ్రైవర్లు అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఎవరైన వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ హెచ్చరించారు. ఒక్కో లారీకి రూ.500 మాత్రమే చెల్లించాలని రైతులకు సూచించారు. సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ అపర్ణ, డైరెక్టర్లు మారుతి మల్లేష్, మహ్మద్ ఈసా, సిబ్బంది గురుదాస్‌రెడ్డి, రైతులు, సిబ్బంది ఉన్నారు.

రాజీవ్‌గాంధీ ఆడిటోరియానికి మరమ్మతులు



నిజామాబాద్ సిటీ : జిల్లా కేంద్రం ఖలీల్‌వాడిలోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం మరమ్మతులకు రూ.50 లక్షలు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు కేటాయించారు. మంగళవారం మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమా ర్, మున్సిపల్ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆడిటోరియంను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు ఉన్న ఏకైక ఆడిటోరియంను అన్ని హంగులతో తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు కేటాయించాలని కమిషనర్ దిలీప్ కుమార్ కోరారు. కేటాయిస్తున్న నిధులతో పనులు నాణ్యతగా చేపట్టి సకాలంలో పూర్తి చేసేవిధంగా పర్యవేక్షణ చేయాలని కమిషన ర్ దిలీప్ కుమార్‌కు కలెక్టర్ సూచించారు. ఈ ఈ మురళీమోహన్‌రెడ్డి, డీఈ సుదర్శన్‌రెడ్డి, మేనేజర్ జనార్దన్, తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లాకు పతకాలు



పతకాలు సాధించిన క్రీడాకారులతో జట్టు ప్రతినిధులు, అధికారులు

నిజామాబాద్ నాగారం: హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సీనియర్ కుస్తీ పోటీల్లో జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. ఈనెల 10 నుంచి 12 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన కుస్తీ పోటీల్లో సీనియర్ బాలబాలికలకు పతకాలు సాధించడంతో అసోసియేషన్ అధ్యక్షుడు భక్తవత్సలం వారిని అభినందించారు. జట్టుకు కోచ్‌గా దేవేందర్ వ్యవహరించారు. పతకాలు సాధించిన వారిలో భూషణ్, సోఫియాన్, సాయికృష్ణ, దత్తు, వినోద్, అమర్‌సింగ్, డి.శ్రీనివాస్, నేహ, శివాణి, మౌనిక, మహవీన్, హిమబిందు తదితరులు ఉన్నారు.

నేటి చిత్రం..

చారిత్రక ఆనవాళ్లుగా మిగిలిపోతున్న పోస్ట్‌బాక్స్



పెద్ద బజార్‌లోని పోస్టుబాక్స్

ఒకప్పుడు సమాచారాన్ని చేరవేసే కేంద్రాలుగా పోస్టుబాక్స్‌లు ఉండేవి. వాటికి తోకలేని పిట్ట తొంబై మైళ్లు వెళుతుందనే నానుడి ఉండేది. పోస్టు కార్డులు, ఇన్‌లాండ్ లెటర్లు, మనీ ఆర్డర్‌లు, ట్రంకాల్స్ వంటి సేవలతో ప్రజలకు దశాబ్దాలుగా సేవలందించాయి. ప్రస్తుతం మొత్తం ఆన్‌లైన్ మయం కావడంతో పోస్టుబాక్స్‌ల్లో లెటర్లు వేసేవారు కరువయ్యారు. దీంతో నగరంలోని పోస్ట్‌బాక్స్‌ల్లో ఉత్తరాలు రాకపోవడంతో వెలవెలబోతున్నాయి. కేవలం చారిత్రక ఆనవాళ్లుగా మిగిలిపోతున్నాయి. –నిజామాబాద్ సిటీ

క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం





దుబ్బాకలో క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి.. మార్చ్‌పాస్ట్ చేస్తున్న విద్యార్థులు

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- దుబ్బాకలో ధర్పల్లి మండలస్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

ధర్పల్లి: కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో వైద్యం, విద్యతోపాటు క్రీడలను ప్రోత్సహిస్తుందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. మండలంలోని దుబ్బాక జెడ్పీహెచ్‌ఎస్‌లో మంగళవారం మండలస్థాయి అంతర పాఠశాలల క్రీడాపోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై, ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప ఆలోచనతో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో స్పోర్ట్స్ యంగ్ ఇండియా యూనివర్సిటీని స్థాపించడం జరుగుతుందన్నారు. ఈ యూనివర్సిటీతో గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాకారులకు నైపుణ్యం కల్పిస్తామన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, ఎంఈవో రమేష్, పీఆర్టీయూ నాయకులు మోహన్, కిషన్, వెంకట రాజారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బాలరాజ్, వీడీసీ చైర్మన్ వినోద్ ఉన్నారు.

రూరల్ ఎమ్మెల్యే వినతి..

ధర్పల్లి: గౌడ సంఘం అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని సంఘం సభ్యులు కోరారు. దుబ్బాక గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను గౌడ సంఘ సభ్యులు కలిసి వినతిపత్రం అందచేశారు. సొసైటీ అధ్యక్షుడు రాజాగౌడ్, సంఘం అధ్యక్షుడు గంగాధర్ గౌడ్, ప్రతాప్‌గౌడ్, గోపిగౌడ్, హరీష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సిరికొండ : మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలో సమ్మక్క సారక్క ఆలయం వద్ద నీటి సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే భూపతిరెడ్డిని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు విన్నవించారు. బోరు బావి తవ్వకానికి నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారని వారు తెలిపారు. డీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్కోల్ భాస్కర్‌రెడ్డి, నాయకులు భూపతినాయక్, మోహన్‌నాయక్, నౌసీలాల్, రాజు, ధర్య, పరంలాల్, పీరు, బలరాం, ఇస్నా తదితరులు ఉన్నారు.

చెరువులో చేపపిల్లల విడుదల



డిచ్‌పల్లి: మండలంలోని బర్ధిపూర్ చెరువులో మంగళవారం ఎంపీడీవో రవీందర్, ఏవో సుధామాధురి చేపపిల్లలు విడుదల చేశారు. ఈసందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చెరువుల్లో మత్స్య సంపద పెంచేందుకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. నాయకులు భాస్కర్, దమ్మారెడ్డి, దేవరాజ్, సాయిలు, బాల గంగాదర్, స్వామి, జమున పాల్గొన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,300	వెండి(కిలో)	94,000
22 క్యారెట్స్	72,242		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	30	గాజరుగడ్డ	50	80
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	40	60	దోసకాయ	30	50
దొండకాయ	40	80	ఆలుగడ్డ	35	60
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	30	60
కాకరకాయ	40	80	గోబిపువ్వు	50	90
వంకాయ	50	75	బీట్‌రూట్	50	90
పాలకూర	30	50	కరివేపాకు	40	70
మెంతికూర	60	80	చామగడ్డ	40	70
కొత్తిమీర	50	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	50	80	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	60	90			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -10.35 లక్కీ భాస్కర్(తెలుగు)-1.30 ,7.30 క(తెలుగు)- 4.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.30
స్క్రీన్-3	అమరన్ -10.30, 4.20,7.30,10.30 జితేందర్‌రెడ్డి(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	అమరన్ -12.00,6.45, 10.15 క(తెలుగు)-3.30
స్క్రీన్-2	అమరన్(తెలుగు)-10.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -1.30 లక్కీ భాస్కర్ -4.15,7.30,10.45
స్క్రీన్-3	సింగం అగైన్ (హిందీ)-10.50 భూల్ భులయ్యా (హిందీ)-2.00 అప్పుడో ఇప్పుడో ఎప్పుడో -5.00 జితేందర్‌రెడ్డి(తెలుగు)-7.45 క(తెలుగు)-10.45
స్క్రీన్-4	భూల్ భులయ్యా (హిందీ)=10.00 7.05 - వంచన(తెలుగు)-1.25 బ్లడీ బెగ్గర్(తెలుగు)-4.05 సింగం అగైన్(హిందీ)-10.30
లలితామహల్	దేవర పార్ట్-1 (తెలుగు)
దేవి	లక్కీ భాస్కర్ (తెలుగు)
నటరాజ్	అమరన్ (తెలుగు)
విజయ్	క (తెలుగు)